Crime Mirror
QR Code

https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
6-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక: 55

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## మా ఆలయాలపై మీ పెత్తనమేంటి?

**మాకు అప్పగిస్తే మేమే నిర్వహించుకుంటాం**

**వీహెచ్‌పీ హైందవ శంఖారావ సభ డిక్లరేషన్**

**డిక్లరేషన్ అమలుకు సభికులతో ప్రతిజ్ఞ చేయించిన త్రిదండి చిన్నజియ్యర్ స్వామి..**

**సభకు పెద్ద సంఖ్యలో హాజరైన పీఠాధిపతులు, స్వామీజీలు, భక్తజనం**

అమరావతి: 'గుళ్లను హిందువులమైన మేమే నిర్మించుకున్నాం.. స్వామీజీల మార్గదర్శకంలో వాటిని హిందువులమే యోగ్యమైన పద్ధతిలో నిర్వహించుకుంటాం. రాష్ట్రంలో, దేశమంతటా హిందూ ఆలయాల నిర్వహణలో పెత్తనం చేయడం నుంచి ప్రభుత్వాలు తప్పుకోవాలి.




2లో



## పానీపూరీ పవర్!

**ఏడాదిలో రూ.40 లక్షల డిజిటల్ లావాదేవీలు**

**దాంతో పానీపూరీ వ్యాపారికి జీఎస్టీ నోటీసులు**

**తమిళనాట ఘటన.. సోషల్ మీడియాలో వైరల్**

**రూ.40 లక్షల పరిమితి దాటితే జీఎస్టీ వర్తింపు**

## ఒక్క రోజు వేతనం.. 48 కోట్లు!

**ప్రపంచంలోనే అత్యధిక జీతం పొందుతున్న వ్యక్తిగా క్వాంటమ్‌స్కేప్ సీఈవో జగదీప్ సింగ్ రికార్డు**

**ఆయన వార్షిక ఆదాయం రూ.17,500 కోట్లు**

**ఈవీ బ్యాటరీల తయారీలో అగ్రగామిగా క్వాంటమ్‌స్కేప్**



న్యూఢిల్లీ, జనవరి 5: రూ.48 కోట్లు. ఇది ఒక కంపెనీ నెలవారీ టర్నోవర్ కాదు. ఒక వ్యక్తి ఒక్క రోజులో సంపాదించే మొత్తం. ఆయన పేరు జగదీప్ సింగ్. విద్యుత్తు వాహనాల్లో వినియోగించే బ్యాటరీల

2లో



# సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకుందాం

## టీ, ఫార్మాల్లో అత్యున్నత స్థాయిలో తెలుగువారు

## హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమా రంగం

**గతంలో జాతీయ రాజకీయాల్లో కీలకంగా తెలుగునేతలు**

**ప్రస్తుతం అటువంటి ప్రభావం చూపలేకపోతున్నాం**

**సైబరాబాద్‌తో ఐటీని చంద్రబాబు అభివృద్ధి చేస్తే..**

**దానిని వైఎస్ఆర్ మరింత ముందుకు తీసుకెళ్లారు**

**ప్రపంచంలోని తెలుగువారు పెట్టుబడులు పెట్టండి**

**సింగిల్ విండోలో అనుమతులిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రపంచ తెలుగు సమాఖ్య ముగింపు సభలకు హాజరు**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌కు పోటీ అని చాలామంది అంటుంటారని, కానీ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కలిసి ప్రపంచ దేశాలతో పోటీపడేలా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ఆ దిశగా ఆలోచనా విధానంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ, తెలంగాణ పోటీ పడే కన్నా.. రెండు రాష్ట్రాలు కలిసి అభివృద్ధి పథం వైపు నడిస్తే కచ్చితంగా ప్రపంచంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రాలుగా రాణిస్తాయని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఏమైనా సమస్యలున్నా.. చర్చించుకుని పరిష్కరించుకుందామని అన్నారు. దేశాల మధ్య యుద్ధాలు తలెత్తినప్పుడు కూడా చర్చల ద్వారా పరిష్కారమైన సందర్భాలున్నాయని, రాష్ట్రాల మధ్య సమస్యలను పరిష్కరించుకోడానికి ఆ విధంగా ఆలోచన చేయలేమా! అని వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల ముగింపు ఉత్సవానికి సీఎం రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత నార్నే విజయలక్ష్మి సంపాదకత్వంలో వెలువడిన "తెలుగుదనం- తెలుగు ధనం" పుస్తకాన్ని ఆవిష్కరించారు.

2లో

## కుంభమేళాకు 13 వేల రైళ్లు

**40 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా.. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహణ**

**ప్రయాగరాజ్‌లో 18 వేల మంది ఆర్‌పీఎఫ్ సిబ్బంది మోహరింపు**

**మేళాకు బాంబు బెదిరింపు..బిహార్‌లో ఒకరి అరెస్టు**



## రైతు భరోసా కుదింపు వంచనే: కేటీఆర్



**ఏటా రూ. 15 వేలిస్తామని రూ. 12 వేలకు కుదిస్తారా?**

**రైతాంగానికి రేవంత్ తీరని ద్రోహం చేశారు: కేటీఆర్**

హైదరాబాద్: తెలంగాణ రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరని ద్రోహం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం, దగా, నయవంచన అని మరోసారి రుజువు చేశారని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశంలో

2లో

## హైడ్రా మళ్లీ వీకెండ్ ఆపరేషన్

**అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాల కూల్చివేత**

**బాహుబలి క్రేన్‌తో నేలమట్టం చేసిన అధికారులు**

**హైకోర్టు ఆదేశాలను ధిక్కరించిన భవన యజమాని**

హైదరాబాద్: హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా)






# పానీపూరీ పవర్!

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ, జనవరి 5: పానీ పూరీ.. మన దేశంలో ప్రసిద్ధమైన ఒక స్ట్రీట్ ఫుడ్! సాయంత్రం అయిందంటే చాలు చిన్న పట్టణాల నుంచి నగరాల వరకూ వీధుల్లో, రోడ్ల పక్కన పానీ పూరీ విక్రయించే బండ్ల ముందు చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు బారులు తీరుతుంటారు. లొట్టలు వేసుకుంటూ.. పానీ పూరీలను లాగించేస్తారు. ఈ వ్యాపారంలో అధిక సంఖ్యలోనే లావాదేవీలు ఉంటాయి. అది ఎంతలా అంటే.. తమిళనాడుకు చెందిన ఒక పానీపూరీ వ్యాపారికి జీఎస్టీ విభాగం నుంచి నోటీసులు వచ్చేంత! 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఫోన్‌పే, రేజర్‌పేల ద్వారా రూ.40 లక్షలకు పైగా నగదు చెల్లింపులు జరిగాయని.. సదరు వ్యాపారి జీఎస్టీ కింద నమోదు చేసుకోలేదని నోటీసులు జారీచేసింది. ఇది కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై నెటిజన్లు మీమ్స్, జోక్స్ పేలుస్తున్నారు. ఉద్యోగాలు చేసే వారి కంటే పానీపూరీ వ్యాపారం ఆదాయమే బెటర్ అని కామెంట్లు పెడుతున్నారు. ఎగుమతి అవకాశాలు, విదేశీ సహకారం కూడా అవసరం అవుతాయేమోనని హాస్యాస్పదంగా స్పందిస్తున్నారు. పానీ పూరీ అమ్మకందారులు వ్యాపార దిగ్గజాలుగా మారే అవకాశం ఉందంటూ మరికొందరు పోస్టులు చేస్తున్నారు. ఇక, డిజిటల్ పేమెంట్లను అధికంగా స్వీకరిస్తున్న నేపథ్యంలో.. ఇది వీధి వ్యాపారులను కూడా నెమ్మదిగా పన్ను వ్యవస్థ పరిధిలోకి తెచ్చేలా చేస్తోంది. ఇది భారత అసంఘటిత వ్యాపార రంగం భవిష్యత్తుపై పలు ప్రశ్నలు లేవనెత్తుతోంది.

# ఒక్క రోజు వేతనం.. 48 కోట్లు!

(మొదటి పేజీ తరువాయి)

తయారీ రంగంలో ఉన్న క్వాంటమ్‌స్కేప్ సీఈవో ఇతను. ప్రపంచంలోనే అత్యధిక వేతనం పొందుతున్న వ్యక్తిగా జగదీపసింగ్ రికార్డు సృష్టించారు. ఆయన వేతనం రోజుకు 48 కోట్ల రూపాయలు. ఏడాదికి రూ.17,500 కోట్లు. ఇది చాలా పెద్దసంస్థల వార్షిక ఆదాయం కంటే అధికం. 2010లో అమెరికాలో జగదీప్ సింగ్ స్థాపించిన క్వాంటమ్‌స్కేప్... ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో అగ్రగామిగా ఉంది. భారత సంతతికి చెందిన ఆయన స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో బీటెక్, బర్కిలీలోని కాలిఫోర్నియా యూనివర్సిటీలో ఎంబీఏ చదివారు. బ్యాటరీ టెక్నాలజీలో తనదైన ముద్ర వేసిన జగదీప్ సింగ్.. ప్రపంచం దృష్టి ఆకర్షిస్తున్నారని పారిశ్రామిక దిగ్గజాలు ప్రశంసిస్తున్నారు. కళ్లు చెదిరే ఆయన వేతన ప్యాకేజీ వివరాలు వెల్లడి కావడంతో రాత్రికి రాత్రే ఆయన ఇంటర్నెట్‌లో సంచలనంగా మారారు.

# మా ఆలయాలపై మీ పెత్తనమేంటి?

ఆయా ప్రభుత్వాల నుంచి విముక్తి కలిగించాలి. ఆలయాలకు స్వయం ప్రతిపత్తి సాధించే వరకు విశ్రమించేది లేదు. అందరం కలిసి ఐక్యంగా అడుగులు ముందుకు వేద్దాం' అని వివిధ పీఠాధిపతులు, స్వామీజీలు, వీహెచ్‌పీ నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం గన్నవరం విమానాశ్రయానికి సమీపంలోని కేసరపల్లి వద్ద వీహెచ్‌పీ నిర్వహించిన హైందవ శంఖారావం బహిరంగ సభ మధ్యాహ్నం 12.40 గంటలకు మొదలై.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. 'వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సాధు సన్యాసులు, నాయవేత్తలు, హిందు ప్రముఖులు కలిసి ఆలయాల స్వయం ప్రతిపత్తికి సంబంధించి రూపొందించిన ముసాయిదా చట్టం ప్రతులను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి అప్పగించాం. బీజేపీ జాతీయ నాయకత్వానికి కూడా చట్టం ప్రతిని అందించాం. ఆయా ప్రభుత్వాలు, పార్టీలు అత్యంత శీఘ్రంగా ఆ ముసాయిదా చట్టాన్ని పరిశీలించి, నూతన చట్టం రూపొందించడం ద్వారా ఆలయాలను హిందు సమాజానికి అప్పగించే చర్యలు చేపట్టాలి. వెంటనే చట్ట సవరణ చేయాలి. ఆ లోపు, ఆలయ ట్రస్టు బోర్డుల్లో రాజకీయేతర ధార్మిక వ్యక్తులను మాత్రమే నియమించాలి. ఆలయాల్లో, ఆలయాలు నిర్వహించే సంస్థల్లో పని చేసే అన్యమత ఉద్యోగులను తక్షణమే తొలగించాలి. ఆలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడడంతో పాటు అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి ఆలయాలకు అప్పగించే బాధ్యతను ప్రభుత్వాలు వెంటనే తీసుకోవాలి' అని హైందవ శంఖారావం డిక్లరేషన్ ప్రకటించారు. గుడి నిధులను హిందు ధార్మిక ప్రచారానికి, హిందు ధర్మ, ధార్మిక సేవలకు మాత్రమే ఉపయోగించాలని, ప్రభుత్వ కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లో ఉపయోగించరాదని శంఖారావం సభ విజ్ఞప్తి చేసింది. త్రిదండి చిన్న జియ్యర్‌స్వామి డిక్లరేషన్ సాధన కోసం సభకు హాజరైన అశేష భక్త జనంతో సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు.

# రైతు భరోసా కుదింపు వంచనే: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ రైతుభరోసా సాయాన్ని ఎకరానికి ఏటా రూ. 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి చివరకు రూ. 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమేనని దుయ్యబట్టారు. తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ చేసిన మోసాన్ని గ్రామగ్రామాన ఎండగట్టేందుకు సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలతోపాటు రైతులు కూడా నిరసనల్లో పాల్గొనాలని కోరారు. నాడు బిచ్చం అన్నావు.. నేడు ముష్టి వేస్తున్నావా? 'ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిన కేసీఆర్ రైతులకు ఏటా రూ. 10 వేలు ఇస్తే దాన్ని రేవంత్ 'బిచ్చం'అన్నాడు. మరి నువ్వు ఇప్పుడు పెంచిన మొత్తం మాటేమిటి? రైతులకు ముష్టి వేస్తున్నావా? తెలంగాణ ప్రజలకు కష్టమొస్తే వెంటనే వస్తానని రాహుల్ గాంధీ అన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన మోసంతో తెలంగాణ ప్రజలు కష్టాల్లో ఉన్నారు. మరి రాహుల్ గాంధీ ఎక్కడ? ఇచ్చిన మాట తప్పడమే ఇందిరమ్మ రాజ్యమా? రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. రేవంత్ రైతాంగానికి తీరని ద్రోహం చేసినందుకు తెలంగాణ ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలి. నమ్మించి నయవంచన చేసినందుకు రాహుల్ గాంధీ 70 లక్షల మంది రైతులకు క్షమాపణలు చెప్పాలి. మేనిఫెస్టోలో రైతులకిచ్చిన ప్రధాన హామీని నిలబెట్టుకోనందుకు ముఖ్యమంత్రి ముందుగా రాష్ట్ర రైతాంగం ముందు లెంపలేసుకోవాలి. కాంగ్రెస్ నాయకులు రైతుభరోసాపై మాట మార్చినందుకు ప్రజాక్షేత్రంలో ముక్కు నేలకు రాయాలి. కేసీఆర్ రైతుబంధుగా నిలిస్తే రేవంత్ రాబందుగా మిగులుతారు. హార్టికల్చర్ రైతులకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా? ఉద్యోగులకు భూమితో సంబంధం లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గండం దాటేందుకు రైతు భరోసాపై ప్రకటన చేశారు.

# సమస్యలుంటే చర్చించుకుని పరిష్కరించుకుందాం



(మొదటి పేజీ తరువాయి)

ప్రముఖ సినీనటులు జయప్రద, జయసుధ, మురళీమోహన్, సాయికుమార్, నిర్మాత అశ్వినీదత్ తదితరులను సత్కరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. దివంగత నేత నందమూరి తారకరామారావు చేతులమీదుగా 30 ఏళ్ల కిందట ప్రారంభమైన ఈ సంస్థ 12వ ద్వైవార్షికోత్సవంలో పాల్గొనడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. "ప్రపంచ వ్యాప్తంగా తెలుగువారి జనాభా 18కోట్ల మంది పైచిలుకు అని ఒక అంచనా. అయినా జాతీయ రాజకీయాలపై తెలుగువాళ్లం ప్రభావం చూపలేకపోతున్నాం"అని రేవంత్ అన్నారు. గతంలో నీలం సంజీవరెడ్డి, పీవీ నర్సింహారావు, ఎన్టీ రామారావు జాతీయ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించారని, ఆ తర్వాత వెంకటస్వామి, జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ప్రభావం చూపించారని గుర్తు చేశారు. రెండు, మూడు తరాలకు మధ్య.. చంద్రబాబు, వైఎస్ఆర్ ప్రభావం చూపించినా.. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర సన్నగిల్లిందన్నారు. అయితే ఐటీ, ఫార్మా రంగాల్లో తెలుగువారు ఎందరో అత్యున్నత స్థాయిల్లో రాణిస్తున్నారని తెలిపారు.దేశంలో 35 శాతం ఔషధాలు (బల్క్ డ్రగ్స్) హైదరాబాద్‌లోని తెలుగువారి కంపెనీల నుంచి ఉత్పత్తి అవుతున్నాయని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. నాడు ప్రధాని రాజీవ్‌గాంధీ ఈ దేశానికి కంప్యూటర్‌ను పరిచయం చేసి, సాంకేతిక రంగంలో దూసుకెళ్లగలిగేందుకు అవసరమైన పునాదులు నిర్మించారని చెప్పారు. దానిని అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం నారా చంద్రబాబు అందిపుచ్చుకుని సైబరాబాద్‌ను ప్రపంచంతోనే పోటీపడే విధంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తర్వాత వైఎస్ దానిని మరింత ముందుకు తీసుకెళ్లారని వెల్లడించారు. "హైదరాబాద్ నగరాన్ని మహమ్మద్ కులీ కుతుబ్‌షా, సికింద్రాబాద్‌ను ఆంగ్లేయులు, నిజాం నవాబులు, సైబరాబాద్‌ను నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నిర్మిస్తే.. అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆనుకొని 30 వేల ఎకరాల్లో ఫోర్త్ సిటీ పేరుతో ఒక అత్యాధునిక మహానగరాన్ని నిర్మించడానికి తెంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. అంతర్జాతీయ స్థాయి నగరాలకు దీటుగా దీనిని రూపొందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం" అని రేవంత్ చెప్పారు. చిన్నతనం నుంచి ఉన్నత విద్య వరకు ఆంగ్ల మాధ్యమంలో చదివిన తనకు రాజకీయాల్లోకి వచ్చాకే తెలుగు విలువ తెలిసిందని ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తించి.. ఇప్పుడు తన మనుమలకు తెలుగు నేర్పిస్తున్నట్లు తెలిపారు. మలేసియా ప్రతినిధుల నృత్య ప్రదర్శన, పద్యాల ఆలాపన ప్రేక్షకులను ఆకట్టుకుంది. కాగా, వ్యాఖ్యాతగా వ్యవహరించిన నటుడు బాలాదిత్య "తెలంగాణ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్..."అంటూ రేవంత్ సమక్షంలోనే తడబడ్డారు.

**హాలీవుడ్‌తో పోటీ పడుతున్న తెలుగు సినిమా**

తెలుగు సినిమా రంగం నేడు దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, హాలీవుడ్‌తో సైతం పోటీపడుతున్న సందర్భాలు చూస్తున్నామని సీఎం రేవంత్ ప్రశంసించారు. "రాజకీయాలు, ఆర్థిక, సామాజిక, సినీరంగాలలో రాణించడానికి ఏ భాషనైనా నేర్చుకోండి. కానీ, తోటి తెలుగువారితో మన మాతృభాషలోనే మాట్లాడండి. విదేశాల్లోని తెలుగు వారంతా తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఆలోచన చేయాలి. తెలంగాణ రైజింగ్ నినాదంతో రాబోయే 25 ఏళ్లకు తగిన ఒక అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగువారంతా తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యం కండి. పెట్టుబడులు పెట్టండి. అందుకు అవసరమైన అనుమతులన్నింటినీ సింగిల్ విండోలో ఇచ్చే బాధ్యత నాది" అని రేవంత్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాలను వీలైనంత వరకు తెలుగులో వెలువరించేందుకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. అంతకుముందు ప్రపంచ తెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి నార్నే విజయలక్ష్మి మాట్లాడుతూ... ఈ కాలానికి తగినట్టుగా పెద్ద బాలశిక్షను సవరించి, ప్రాథమిక స్థాయి విద్యాబోధనలో భాగం చేయాలని సీఎంను కోరగా.. తప్పకుండా విద్యా కమిషన్ దృష్టికి తీసుకెళ్తామని రేవంత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు నిర్వహించిన ఇందిరాదత్‌ను ప్రశంసించారు.

# హైడ్రా మళ్లీ వీకెండ్ ఆపరేషన్



(మొదటి పేజీ తరువాయి)

తన వీకెండ్ ఆపరేషన్లను పునఃప్రారంభించింది. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో ఉన్న 684 చదరపు గజాల ప్రభుత్వ స్థలంలో హైకోర్టు ఆదేశాలను సైతం ధిక్కరించి అక్రమంగా నిర్మిస్తున్న ఐదు అంతస్తుల భవనాన్ని హైడ్రా అధికారులు ఆదివారం కూల్చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం అక్కడ పర్యటించి పూర్వాపరాలు తెలుసుకున్నారు. హైడ్రా ఏర్పాటైన తొలినాళ్లలో దాదాపు ప్రతి వీకెండ్‌లోనూ ఓ అక్రమ నిర్మాణం కూల్చివేత ఉండేది.

**అక్రమ నిర్మాణాలెన్నో..**

శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో అనేక అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. 100 ఫీట్ల రోడ్డులో ఉన్న 684 చదరపు గజాల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఐదు అంతస్తుల్లో ఓ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఇది అక్రమ నిర్మాణమని గుర్తించిన జీహెచ్‌ఎంసీ అధికారులు.. గత ఏడాది ఫిబ్రవరి 14న షోకాజ్ నోటీసులు, 26న స్పీకింగ్ ఉత్తర్వులు ఇచ్చింది. వీటిని భవన యజమాని హైకోర్టు సవాల్ చేశారు. ప్రభుత్వ వాదనతో ఏకీభవించిన న్యాయస్థానం అది అక్రమ నిర్మాణమని తేల్చి, కూల్చివేయాలని గత ఏడాది ఏప్రిల్ 19న ఆదేశాలు జారీ చేసింది. జీహెచ్‌ఎంసీ అధికారులు.. గత ఏడాది జూన్ 13న ఆ భవనం స్లాబ్‌కు అనేక చోట్ల పెద్ద పెద్ద రంధ్రాలు చేసి విడిచిపెట్టారు. వాటిని పూడ్చేసిన యజమానికి నిర్మాణం కొనసాగిస్తున్నాడు. కొన్నాళ్ల క్రితం దీనిపై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఇటీవల సదరు అక్రమ నిర్మాణంపై స్థానికులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.

రాత్రి 8 గంటల వరకు..

క్షేత్రస్థాయిలో పర్యటించిన ఏవీ రంగనాథ్, భవనాన్ని కూల్చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం ఉదయం ఆ భవనం వద్దకు చేరుకున్న 'బాహుబలి క్రేన్'కూల్చివేత మొదలు పెట్టింది. రాత్రి 8 గంటల వరకు కూల్చివేత కొనసాగింది. అక్కడ పోలీసులు, హైడ్రా అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భవనం ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో విద్యుత్ సరఫరా ఆపేయడంతో పాటు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆ ప్రాంతంలో రోడ్డును ఆక్రమించి నిర్మించిన కట్టడాలన్నింటినీ కూల్చివేస్తామని హైడ్రా అధికారులు తెలిపారు.

# కుంభమేళాకు 13 వేల రైళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాగరాజ్, జనవరి 5: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో ఈ నెల 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు జరుగనున్న జరుగనున్న మహా కుంభమేళాకు దేశవిదేశాల నుంచి 40 కోట్ల మంది వరకు వస్తారని అంచనా వేస్తున్నారు. యాత్రికులు, భక్తులను చేరవేసేందుకు రైల్వే శాఖ పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. 50 రోజులపాటు 13 వేల రైళ్లు నడపాలని నిర్ణయించింది. వీటిలో పది వేలు రెగ్యులర్ సర్వీసులు కాగా.. మూడు వేలు ప్రత్యేక రైళ్లు. మేళా జరగడానికి 2-3 రోజుల ముందు.. ఆ తర్వాత 2-3 రోజుల వరకు రైళ్లు నడుస్తాయి. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రాలను కలుపుతూ 560 రింగ్ రైళ్లు నడుపనుంది. ప్రయాగరాజ్-అయోధ్య-వారాణసీ-ప్రయాగ్‌రాజ్, ప్రయాగరాజ్-సంగమ్ ప్రయాగ్-జాన్‌పూర్-ప్రయాగ్-ప్రయాగరాజ్, గోవింద్‌పురి-ప్రయాగరాజ్-చిత్రకూట్-గోవింద్‌పురి, ఝాన్సీ-గోవింద్‌పురి-ప్రయాగరాజ్-మాణిక్‌పూర్-చిత్రకూట్-ఝాన్సీ మార్గాల్లో వీటిని నడుపుతారు. ప్రయాగరాజ్ ప్రాంతంలోని మొత్తం 9 రైల్వే స్టేషన్లలో 560 టికెట్ కౌంటర్లను కూడా రైల్వే ఏర్పాటుచేస్తోంది. భక్తులు లక్షలాదిగా తరలిరానున్న నేపథ్యంలో రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్), రాష్ట్ర రైల్వే పోలీసుకు చెందిన 18 వేల మందికిపైగా సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఉత్తర మధ్య రైల్వే జీఎం ఉపేంద్ర వెల్లడించారు. ప్రయాణికులకు వైద్య సేవలు అందించడానికి ఆక్సిజన్ సిలిండర్లు, కాన్సంట్రేటర్లు, ఈసీజీ యంత్రాలతో ప్రయాగరాజ్ జంక్షన్‌లో అబ్జర్వేషన్ రూంను ఏర్పాటు చేశామన్నారు.

**ఉగ్ర బెదిరింపు..**

మహాకుంభమేళాకు ఆదివారం బాంబు బెదిరింపు వచ్చింది. ఉగ్ర దాడిచేస్తానని, వెయ్యి మందిని చంపుతానని సోషల్ మీడియాలో పోస్టుచేసిన ఆయుషకుమార్ జైస్వాల్‌ను మహాకుంభ్ పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు విద్యార్థి. బిహార్‌లోని షాదీజంగ్ వాసి. ఇన్‌స్టాగ్రాంలో నాసిర్ పఠాన్ అనే నకిలీ పేరుతో ఈ బెదిరింపు పోస్టు పెట్టి నేపాల్ పారిపోయాడు. తన పక్కింటిలోని నాసిర్ పఠాన్‌ను ఇరికించేందుకే ఆయుష్ ఆ పేరుతో పోస్టు పెట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**మేళా జరిగేది వక్ఫ్ భూమిలో!**

తమ వక్ఫ్ భూమిలో మహాకుంభమేళా జరగబోతోందని అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ తెలిపారు. వక్ఫ్ భూమిలో ఇంతటి ఉత్సవం నిర్వహించేందుకు అనుమతించి ముస్లింలు తమ విశాల హృదయాన్ని చాటుకున్నారని.. హిందువులు కూడా ఇచ్చిపుచ్చుకునే రీతిలో ఈ కార్యక్రమానికి తమను అనుమతించాలని అన్నారు. ఆయన వ్యాఖ్యలపై హిందూ మహాసభ మండిపడింది. పాకిస్థాన్ ప్రేరిత మౌలానాను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేసింది. మహాకుంభ్‌ను ఆటంకపరచడానికి ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నారంది.

మహా కుంభమేళా సందర్భంగా రసాయన, అణు విపత్తులు చోటుచేసుకుంటే ఎదుర్కోవడానికి యూపీ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. సిబ్బందిని అందుకు సన్నద్ధం చేసేందుకు గత శుక్రవారం ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. యూపీ విపత్తు నిర్వహణ అథారిటీ (యూపీఎస్‌డీఎంఏ), కేంద్రప్రభుత్వం, అణుశక్తి విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అథారిటీ ఉపాధ్యక్షుడు లెఫ్టినెంట్ జనరల్ యోగేంద్ర డిమ్రీ ప్రారంభించారు. సంబంధిత సాధనాల ప్రదర్శనతో పాటు విపత్తు నిర్వహణలో కొత్త సాంకేతికతలు, రసాయన ప్రమాదాలపై సత్వర స్పందన, సురక్షిత సహాయ కార్యక్రమాలు, వైద్యసాయం మొదలైనవాటిపై వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మందికి శిక్షణ ఇచ్చారు.

# అత్యధిక విక్రయాలు సాధించిన హైటెక్స్ పైప్స్

Hi-TECH PIPES
BUILDING A NEW INDIA

**క్రైమ్ మిర్రర్ హైదరాబాద్, జనవరి 5, 2025:** స్టీల్ ట్యూబులు మరియు పైపుల తయారీలో భారతదేశంలో ప్రముఖ సంస్థ హైటెక్ పైప్స్ లిమిటెడ్ ఎఫ్ వై 25 మూడవ త్రైమాసికం మరియు తొమ్మిది నెలల ఫలితాల్లో అపూర్వమైన విక్రయ పనితీరును ప్రకటించడంలో సంతోషం వ్యక్తం చేస్తోంది. క్యూ3 ఎఫ్25లో సంస్థ 1,24,233 ఎంటి విక్రయ వాల్యూమ్‌ను సాధించింది, ఇది 26.10% సంవత్సరానికోసారి వృద్ధిని సూచిస్తుంది. ఎఫ్ వై 25 తొమ్మిది నెలల్లో విక్రయ వాల్యూమ్ 3,69,415 ఎంటికు పెరిగి, 30.33%వృద్ధిని కనబరిచింది. ఈ విజయంపై హైటెక్ పైప్స్ లిమిటెడ్ చైర్మన్ అజయ్ కుమార్ బన్సల్ మాట్లాడుతూ, "క్యూ3 మరియు ఎఫ్ వై 25 మొదటి తొమ్మిది నెలలలో మా బలమైన విక్రయ వృద్ధి పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము. మా సౌర టార్క్ ట్యూబుల ద్వారా సాధించిన ఈ మైలురాయిలు, మౌలిక వసతులు మరియు నిర్మాణ రంగాలలో వృద్ధి కూడా మా ఉత్పత్తుల వెడల్పు మరియు ఆచరణ శక్తిని హైలైట్ చేస్తాయి. వినూత్నత, నాణ్యత మరియు మార్కెట్ అవసరాలను తీర్చడంలో మేము నిరంతరం కృషి చేస్తాము," అని తెలిపారు.

## గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన వట్టి నాగులపల్లి కాంగ్రెస్ నాయకులు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** గుడిమల్కాపూర్ మార్కెట్ అభివృద్ధికి నూతన కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని నార్సింగి మున్సిపాలిటీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మొద్దు ధర్మపురి ముదిరాజ్ అన్నారు. ఆదివారం వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తలారి మల్లేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తలారి మల్లేష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పాటు కావడం చైర్మన్ గా తలారి మల్లేష్ నియమితులు కావడం సంతోషంగా ఉందన్నారు. మార్కెట్ ను అభివృద్ధి చేసేలా తలారి మల్లేష్ కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్ కుమార్ ముదిరాజ్, తారా సింగ్, కుమ్మరి చంద్రయ్య, చిగురు బాలరాజ్ ముదిరాజ్, అల్లం కిష్టయ్య యాదవ్, మంగళారం కృష్ణ యాదవ్, కొండె కృష్ణ యాదవ్, సోమయాల మల్లేష్ ముదిరాజ్, మొద్దు వినాయ్ ముదిరాజ్, కుమ్మరి లక్ష్మాన్, మొద్దు రాకేష్ ముదిరాజ్, భాపాన్ సాయి తివారీ, తదితరులు పాల్గొన్నారు.



## నక్సల్స్ కార్యకలాపాలపై సైనికులకు అవగాహన




**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 05 (క్రైమ్ మిర్రర్ ):** ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆపరేషనల్ రేంజ్ కొంటా సూరజ్ పాల్‌ఈ సందర్భంగా కిస్టారామ్ యాక్సిస్‌ను వర్మ సందర్శించారు. ఎఫ్ఓబి డబ్బమార్క 2023లో నిర్మించబడింది, ఎఫ్ఓబి సలాటోంగ్ మరియు ఫీల్డ్ హాస్పిటల్ అలాగే కిస్టారామ్ ను సందర్శించి సైనికులతో కలిసి వెళ్లారు. కోర్టును నిర్వహించడం ద్వారా కమ్యూనికేట్ చేయబడింది మరియు ప్రస్తుతం కొనసాగుతోంది నక్సల్స్ కార్యకలాపాలపై సైనికులకు అవగాహన కల్పించారు. బలవంతం మరియు బలవంతం ద్వారా నిరంతర పౌర చర్యనిర్వహించబడుతున్న కార్యక్రమాల గురించి సమాచారాన్ని పొందండి మరియు అక్కడ ఉన్న గ్రామస్తులతో సంభాషించారు. ఈ సందర్భంగా సమాచారం, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సర్ డబ్బమార్క మరియు సలాటోంగ్ మరియు గ్రామాలలో విద్యుత్ మరియు జియో టవర్ల సంస్థాపనగ్రామస్తులకు ఉచిత ఆరోగ్య సంబంధిత ఆరోగ్య సౌకర్యాలువిచారణకు సంబంధించి నిర్వహించిన వైద్య శిబిరానికి సంబంధించి శారీరక సమస్యలప అవగాహన కల్పించారు. దీన్ని అధిగమించేందుకు సీఆర్పీఎఫ్ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది. సమీప భవిష్యత్తులో శిబిరం మరియు సివిక్ గురించి సమాచారాన్ని అందించారు యాక్షన్ ప్రోగ్రామ్ కింద, క్రీడలు, వైద్య పరీక్షలు సైకిల్ పంపిణీ, దుస్తులు మరియు వృత్తి శిక్షణ వృత్తి శిక్షణ) వంటి- కంప్యూటర్, సంగీతం సిఆర్పిఎఫ్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియ గురించి అనేక కార్యక్రమాలుఅమలు చేయబడుతుంది. అప్పుడు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నూతనంగా నిర్మించిన గ్రామం అమపెంటలో శ్రీ సూరజ్ పాల్ వర్మ పాలచల్మ నుంచి రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్న పనులను కూడా తనిఖీ చేశారు.



## పదవీకాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు..

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు MLC, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ తాత మధుసూదన్ గారి పదవీకాలం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూత్ నాయకుల ఆధ్వర్యంలో వేడుకలు..అధినేత కెసిఆర్ గారి నాయకత్వంలో విజయవంతంగా ఎమ్మెల్సీగా, జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మూడు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న తాతా మధుసూదన్ గారికి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు నాయకులు, కార్యకర్తలు.. ఖమ్మం జిల్లా యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో %మీాజ%, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా తాతా మధుసూదన్ మాట్లాడుతూ: తనపై ఇంతగా ఆధార అభిమానాలు చాటుతున్న ప్రతి ఒక్కరికి వారు మొదటిగా కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యుడిగా మరియు జిల్లా పార్టీ అధ్యక్షుడిగా నియమించబడి పార్టీ బలోపేతం కోసం పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. అధికారం ఉన్నా లేకున్నా కెసిఆర్ మార్గదర్శనంలో ప్రజలకు సేవలు అందిస్తూ, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అనునిత్యం అందుబాటులో జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన తన లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఉన్నం బ్రహ్మయ్య, తాళ్లూరి జీవన్ కుమార్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమల రావు, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, కోడిరెక్క ఉమా శంకర్, నెమలికొండ వంశీ, పార్టీ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, బంక మల్లయ్య, శంకర్, బిక్షమయ్య, సద్దాం షేక్, చావా శ్రీనివాస్, మద్దెల విజయ్, యూత్ నాయకులు షారుక్, పోట్ల నితీష్, విద్యార్థి విభాగం మునాఫ్,

## మురికివాడల పిల్లల భవిష్యత్తుకు అక్షయ విద్యా ఫౌండేషన్ చొరవ హర్షణీయం: అభిలాష్ బిస్ట్







**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మురికి వాడల పిల్లల భవిష్యత్తుకు అక్షయ విద్య ఫౌండేషన్ చూస్తున్న చొరవ మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ అన్నారు. ఈ మేరకు డైరెక్టర్ అక్షయ విద్య ఫౌండేషన్ ను అభినందించారు. ఆదివారం అక్షయ విద్య ఫౌండేషన్ తో పోలీస్ అకాడమీలో వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ డైరెక్టర్ మాట్లాడుతూ.. అక్షయ విద్యా ఫౌండేషన్ మురికివాడలలో విద్యార్థులను ఉన్నత శిఖరాలను అందుకునేందుకు చేపట్టాల్సిన కృషి గురించి చొరవ చూపుతుందని అన్నారు. ఈ మేరకు అక్షయ విద్య ఫౌండేషన్ చూపుతున్న ఆసక్తి అందరికీ ఆదర్శనీయమని కొనియాడారు. ఇదే స్ఫూర్తి ప్రతి ఒక్కరూ నింపుకొని సమాజ అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అక్షయ విద్యా ఫౌండేషన్ ప్రతినిధులు ఎస్పీ కార్పొరేట్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త సమ్మెటి ఇస్తారి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండపల్లి సాగర్, వేంపల్లి కోటిరెడ్డి, బూడిద మల్లయ్య, వీరమల శ్రీను, బండపల్లి శ్రీరాములు, గుండాల దేవలింగం, సమ్మటి బాలను, తాళ్లపల్లి మధు, బండపల్లి చంద్రు దండ సతీష్, బండపల్లి జలంధర్ బండపల్లి మహేష్ పుల్సార్ బాలకృష్ణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ క్యాలెండర్ ఆవిష్కరణ

### ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్.

**భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్ట ణంలో గల అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళా శాల నూతన సంవత్సరం క్యాలెండర్ ను కలెక్టరేట్ జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ చాంబర్ లో శనివారం ఆవిష్కరించారు. అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల చైర్మన్ తాళ్లూరి హరిబాబు, చిరుత మహేష్, చింతల లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.




## అశోక డెవలపర్స్ నిర్మిస్తున్న ప్రహరీ గోడను ఆపాలి: జాజాల రుద్ర కుమార్






**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** గండిపేట్ మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీలో జేఎన్ఆర్ కోటర్స్ నెమలినగర్ లో అశోక డెవలపర్స్ అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని అధికారులు అడ్డుకోవాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మండల కమిటీ సభ్యులతో కలిసి పర్యటించారు. ఈ మధ్యకాలంలో అశోక డెవలపర్స్ వారు అపార్ట్మెంట్లు నిర్మిస్తున్నారని అన్నారు. అయితే చాలా ఏళ్ల క్రితం ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్లను ఆక్రమించి ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు ప్రజలు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని అన్నారు. కావున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ పర్యటించి ఆర్డిఓ, ఎమ్మార్వో అధికారులను పిలిచి సర్వే చేసి పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే హైడ్రా ఈ అంశంలో కలగజేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు బచ్చులకూర స్వామి, మండల కమిటీ సభ్యులు నాగేష్ గౌడ్, లక్ష్మణ్ కుమార్ గౌడ్, అశోక్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఠాణాలో సెటిల్‌మెంట్లు.. సివిల్ పంచాయితీలు

**షాడో నాయకుల సహకారంతో రెచ్చిపోతున్న ఆ మండల పోలీసులు**

**సదరు నాయకుడి ప్రమేయం ఉంటే కేసు ఏదైనా సరే సెటిల్‌మెంట్**

**న్యాయం చేయాలని వస్తున్న వారినే వేధిస్తున్నారనే విమర్శలు**

**వ్యక్తిగత దూషణలు.. విచారణ పేరుతో బాధితులకు బెదిరింపులు**

**షాడో నాయకులు గల్లాపెట్టె తెరచి, సెటిల్ మెంట్లట...**



**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి షాద్ నగర్:** రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం వల్ల చాలా ప్రాంతాల్లో పోలీసుల పనితీరుతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. కానీ ఇప్పటికీ కొన్ని పోలీస్ స్టేషన్లలో ఈ విధానం అమలవడం లేదు. అది ఆ ప్రాంత పరిస్థితుల ప్రభావమో లేదా పోలీసు అధికారుల పనితీరో కారణాలేమైనా కొన్ని స్టేషన్లలో పాత లక్షణాలు కనిపిస్తూనే ఉన్నాయి. చాలా చిన్న కేసులను కాంప్లికేటెడ్‌గా మార్చడం, పెద్ద కేసులను నీరుగార్చడం వంటి పరిణామాలు తరచూ జరుగుతున్నాయి. షాద్ నగర్ నియోజకవర్గం పరిధిలో కూడా అలాంటి ఓ ఠాణా తయారైందని విమర్శలున్నాయి. అక్కడ తిష్ట వేసిన షాడో నాయకుల సహకారంతో పోలీసు అధికారులు రెచ్చిపోతున్నారని బాదితులు గగ్గోలు పెడుతున్నారు. వారు చెప్పిందే సదరు అధికారులు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ షాడో నాయకుల అండ చూసుకుని ఆ ఠాణా లో పోలీసులు ఒక్కొక్కరి పట్ల ఒక్కో విధంగా స్పందిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ షాడో నాయకుడైతే ఏకంగా పోలీస్ స్టేషన్ పక్కనే గల్లా పెట్టె తెరచి సెటిల్మెంట్లు చేస్తూన్నాడనే విమర్శలు ఉన్నాయి. ఆ ఠాణా అధికారులకు సదరు వ్యక్తి ఏం చెప్పినా తలూపుకుంటూ చేయడం అలవాటుగా మారిందని తెలుస్తోంది. ఆ మండల కేంద్రంలో సదరు నాయ కుడి ప్రమేయం లే కుండా ఠాణాలో ఏ పనులు కావడం లేదనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఈ షాడో నాయకుడు ఇప్పటికే ఇసుక, మట్టిదందాల్లో ఆరితేరగా, సివిల్ సెటిల్‌మెంట్లు, క్రిమి నల్ సెటిల్‌మెంట్ల వరకూ పోలీసులతో మాట్లాడుకుని డీల్ చేసే స్థాయికి ఎదిగాడని తెలుస్తోంది. ఫ్రెండ్లీ పోలీసులు సదరు నాయకుడికి ఫ్రెండ్లీగా ఉంటూ మిగతా వారిని వేధించడమే పనిగా పెట్టుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**భూ పంచాయితీలు అధికమే..**

ఇటీవలి కాలంలో రియల్ ఎస్టేట్ రంగం ఊపందుకుని ప్లాట్ల ధరలు పెరిగాయి. దాంతో ఎక్కువ మంది వ్యవసాయ భూములపైన పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ భూముల ధరలూ విపరీతంగా పెరుగుతున్నాయి. ధరలు పెరుగుతుంటే వాటికి సంబంధించిన వివాదాలు కూడా గతంలో కంటే రెట్టింపయ్యాయి. సాధారణంగా భూ లావాదేవీలకు సంబంధించిన విషయాల్లో పోలీసులు కలుగజేసుకోకూడదు. కానీ ఇక్కడ మాత్రం సివిల్ పంచాయతీల సెటిల్‌మెంట్లకు పోలీసులు ప్రాధాన్యం ఇస్తున్నారు. అర్ధ, అంగ బలం ఉన్నవారితో మిలాఖత్ అవుతూ.. పేదలకు అన్యాయం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు తమకు ఉన్న అధికారాలను అడ్డంపెట్టుకుని ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. పోలీసుల నిబంధనలు వారికి అనుకూలమైన వారి దగ్గర ఒకలాగా.. వారికి అనుకూలంగా లేని వారి దగ్గర ఒకలా అమలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. షాడో నాయకులు చెప్పినట్లుగా వింటూ ఆ ఠాణాలో జేబులు నింపుకునే పనిలో పడ్డారని బహిరంగ విమర్శలున్నాయి. ఒకటి కాదు రెండు కాదు పదుల సంఖ్యలో భూ లావాదేవీల పంచాయతీలు ఆ ఠాణాలో జరుగుతున్నాయి. క్రిమినిల్, సివిల్ కేసుల్లో సెటిల్‌మెంట్లకు పోలీసులు ప్రాధాన్యం ఇస్తూ స్థానికంగా పలుకుబడి ఉన్న షాడో నాయకుల సహకారంతో రెచ్చిపోతున్నారు. ఏమన్నా అంటే మా పొలిటికల్ బాసే చెప్పాడు అంటూ తాపీగా సమాధానం చెబుతున్నారు.



## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఓం ప్రకాష్

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజును రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవ్పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొడ్డు ఓం ప్రకాష్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులతో కలసి జ్ఞానేశ్వర్ ముదిరాజును సత్కరించారు. అనంతరం జ్ఞానేశ్వర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఓం ప్రకాష్ మాట్లాడుతూ.. నూతన ఏడాదిలో కాంగ్రెస్ అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ యాదవ్, మామిడి శెట్టి శ్రీనివాస్ నేత, సుధాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి: నరేంద్రబాబు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ప్రజలు అగ్నిప్రమాదాల నుంచి అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ పర్యావరణ సామాజిక వేత్త నరేంద్ర బాబు సూచించారు. ఆదివారం కాలనీలలో అగ్ని ప్రమాదాలు, వాటి నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్రబాబు మాట్లాడుతూ.. ప్రతి బహుళ అంతస్తుల భవనాలలో లిఫ్ట్ ప్యానెల్ బోర్డు ఉంటాయని అన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే అదుపు చేయడానికి మంటలు ఆర్పే యంత్రాలు ఉండాలని తెలిపారు. గతంలోనూ అభ్యుదయ నగర్ కాలనీలో ఓ ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఏం చేయాలో తోచలేదని ఆ ఇంటి యజమాని ఆందోళన చెందాడని గుర్తు చేశారు కాగా అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహాశీష్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి, సిఏ కేలండర్ ఆవిష్కరణ



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి, సిఏ అసోసియేషన్ 18వ వార్షికోత్సవ మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్మన్ నాగపూర్ నాగ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయబాబు, నార్సింగ్ మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.

## ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజులు





**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** సంక్రాంతి ఉత్సవాలు మన సంస్కృతి సంప్రదాయాలకు అద్ధం పడతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజులు అన్నారు. ఆదివారం ఓ పత్రిక, టీవీ యాజమాన్యం ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలను రాజ్ పుష్ప ఆత్రియాలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన సంస్కృతి సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేరకు ఇలాంటి సంక్రాంతి పండుగలు దసరా ఉత్సవాలు ఎంతగానో దోహదం చేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి గారు, నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబు, గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ సర్పంచ్ అశోక్ యాదవ్, పాపి రెడ్డి, దుడ్డు కిరణ్, మాజీ సర్పంచ్ యాదగిరి, కౌన్సిలర్ దుర్గేష్, కౌన్సిలర్ కిరణ్, రాము పాల్గొన్నారు.



## ముంగి జైపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** గుడి మల్కాపూర్ మార్కెట్ అభివృద్ధికి కమిటీ నూతన చైర్మన్గా నియమితులైన తలారి మల్లేష్ కృషి చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం తలారి మల్లేష్ ముంగి జైపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అభివృద్ధిపై చర్చించారు. అనంతరం ముంగి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలని తలారి మల్లేష్ కు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ డైరెక్టర్ ఓం ప్రకాష్ రెడ్డి, నార్సింగి మార్కెట్ చైర్మన్ కోట వేణు గౌడ్, శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.





## మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సామూహిక ఎన్నిక

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సామూహిక ఎన్నికలను ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఆనందరావు, ఉపాధ్యక్షులు నరహరి శాస్త్రి, హరినాథ్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారామరాజు, కోశాధికారి దేవేందర్ రెడ్డి, ఉప కార్యదర్శి రమేష్, దుర్గారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు కోదండరామిరెడ్డి, రాజకుమార్, కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, శ్రీనివాస్ రావు, సంపత్, అప్పలరాజు, సయ్యద్ ఆసిఫ్, మహమ్మద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే సంక్రాంతి తర్వాత బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అందరి సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్ కు స్థానిక కౌన్సిలర్ నవీన్ కుమార్ ను తమ చీఫ్ ప్యాట్రాన్ గా, అందే లక్ష్మణరావును ముఖ్య సలహాదారునిగా ఏకాభిప్రాయంతో ఎన్నుకున్నట్లు తెలిపారు.



# విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తే మా లక్ష్యం

**అంతర పాఠశాలల క్రీడోత్సవాల ముగింపులో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం.**

**రాజేంద్రనగర్ మండలంలో 8 రోజులు కొనసాగిన 11 స్పోర్ట్స్ ఈవెంట్లలో పాల్గొన్న 6000 మంది విద్యార్థులు.**







గండిపేట్: టక్రైమ్ మిర్రర్ఊ మండల పరిధిలోని ప్రతి ప్రైవేటు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు వారిలో క్రీడాస్ఫూర్తిని కలిగించడమే తమ అసోసియేషన్ లక్ష్యం అని రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం క్రీడల కార్యదర్శి బోయ లక్ష్మణ్ అన్నారు. అందుకు అసోసియేషన్ ఆధ్వర్యంలో 8 రోజుల పాటు నిర్వహించిన ప్రైవేట్ పాఠశాలల అంతర క్రీడోత్సవాలు నిదర్శనమని ఆయన చెప్పారు. ఆదివారం గురునానక్ స్కూల్లో నిర్వహించిన కబడ్డీ మనో యాక్షన్ పోటీలతో రాజేంద్రనగర్ మండల ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల అంతర క్రీడల పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎం. ప్రభాకరాచారి, ప్రధాన కార్యదర్శి జి. శరవణ్ కుమార్, కోశాధికారి ఎస్ఆర్. రజనీకాంత్ లతో కలసి బోయ లక్ష్మణ్ మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 6000 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. ఫ్యాన్సీ డ్రెస్, డ్రాయింగ్, పెయింటింగ్, వ్యాసరచన, రన్నింగ్, క్యారమ్స్ , చెస్, స్పెల్ బి, అథ్లెటిక్స్,షాట్ పుట్ పోటీలతో పాటు చివరి రోజు కబడ్డీ , మోనో యాక్షన్ పోటీలతో కలిపి మొత్తం 11 స్పోర్ట్స్ ఈవెంట్లు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో బాలురు, బాలికలు పోటాపోటీగా ఈ క్రీడల్లో తమ సత్తాచాటారని వివరించారు. ఉమ్మడి గా ప్రైవేటు పాఠశాలలు ఇంత పెద్ద ఎత్తున క్రీడలను నిర్వహించడం రంగారెడ్డి జిల్లాలోనే కాదు రాష్ట్రంలో గతంలో ఎప్పుడు జరగలేదని వారు పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రీడా చైతన్యం తీసుకువస్తే వారు మంచి క్రీడాకారులుగా రాణించినప్పుడు అది ఆ విద్యార్థి చదువుకున్న పాఠశాలకే కాదు, ప్రాంతానికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ ఏ. యాదగిరి , మండల సంఘం ప్రతినిధులు డాక్టర్ సంజీవ, ఏపీ చారి కరుణాకర్ , వాజిద్ , పి. మనోహర్, సందీప్, శేషు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.నగరాలకు ధీటుగా కోదాడ అభివృద్ధి కావడం అభినందనీయం వ్యాయామానికి ,మానసిక ఉల్లాసానికి స్విమ్మింగ్ పూల్స్ అత్యాధునికంగా రాయల్ స్విమ్మింగ్ పూల్ ఆత్మరక్షణకు ఈత నేర్చుకోవాలి...







## రాముడు యాదవ్ ను సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు

**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** బండగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం సంతోషంగా ఉందని నూతన ప్రధాన కార్యదర్శి రాముడి యాదవ్ అన్నారు. ఆదివారం యాదవ్ కు కార్పొరేషన్ లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు రావులకోల్ల నాగరాజ్, రాష్ట్ర నాయకులు, కనీస వేతనాల మాజీ చైర్మన్ నారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను వారి సన్మానించారు. అనంతరం నాగరాజు, నారాయణ లు మాట్లాడుతూ.. టిఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన రాముడు యాదవ్ కృషి చేయాలని సూచించారు. అనంతరం రాముడుయాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు సహకరించిన నాగరాజు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.


## నగరాలకు ధీటుగా కోదాడ అభివృద్ధి కావడం అభినందనీయం

**వ్యాయామానికి ,మానసిక ఉల్లాసానికి స్విమ్మింగ్ పూల్స్**

**అత్యాధునికంగా రాయల్ స్విమ్మింగ్ పూల్**

**ఆత్మరక్షణకు ఈత నేర్చుకోవాలి...**

**రాయల్ స్విమ్మింగ్ పూల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్**



**కోదాడ జనవరి 05 క్రైమ్ మిర్రర్-:** నగరాలకు ధీటుగా కోదాడ పట్టణం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్ లో రంగన్న గుడి వెనుక కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు యజాసుద్దీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాయల్ స్విమ్మింగ్ పూల్ ను ఆమె ప్రారంభించి మాట్లాడారు కోదాడలో అత్యధిక సదుపాయాలతో స్విమ్మింగ్ పూల్ ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్విమ్మింగ్ తో శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం కలుగుతాయి అన్నారు దీర్ఘకాలిక వ్యాధులు ఊబకాయం తగ్గేందుకు స్విమ్మింగ్ దివ్య ఔషధం అన్నారు వీటితోపాటు ఆత్మరక్షణకు ఈత ఎంతో దోహదపడుతుందన్నారు. నిర్వాహకులు నాణ్యమైన సేవలు అందించి స్విమ్మింగ్ పూల్ ను అభివృద్ధి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టి పి సి సి డెల్గేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మన్ కందులకోటేశ్వరరావు, బాగ్దాద్ ఈదుల కృష్ణయ్య చింతలపాటి శ్రీనివాసరావు, మహమ్మద్ అబ్దుల్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.







# రావిర్యాలలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వైద్యశిబిరానికి భారీగా తరలి వచ్చిన గ్రామ ప్రజలు**

**డాక్టర్ సౌమ్యశ్రీ, డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు**

**మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్ ):** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో రావిర్యాలలో ఉచిత వైద్య శిబిరానికి గ్రామంలో విశేష స్పందన లభించింది. రావిర్యాల గ్రామంలో కొండేటి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్-తుక్కుగూడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆదివారంనాడు గ్రామ ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చారు.గ్రామంలోని

గర్భిణీస్త్రీలు,సంతాన లేమితో బాధ పడుతున్న దంపతులు, మహిళలు.డా'సౌమ్యశ్రీ ని సంప్రదించారు. మరియు గ్రామంలోని, బి.పి, షుగర్,థైరాయిడ్ మరియు ఇతర దీర్ఘకాలిక సమస్యలతో బాధ పడుతున్న వారు .డా"ప్రమోద్ కుమార్ ని సంప్రదించారు,పేద ప్రజం దరికిఉచితంగా టెస్టు చేసారు మరియు ఉచితంగా మందులు అందించారు.హాస్పిటల్ లో ప్రతి శుక్రవారం గర్భిణీస్త్రీలకు, సంబత రేణుతో బాధపడుమన్నవారికి ఉచిత ఓ.పి సౌకర్యం కలదని తెలిపారు,హాస్పిటల్ లో ప్రతి సోమవారం బి.పి.షుగర్, థైరాయిడ్, కు ఉచిత ఓపిసౌకర్యం అందిస్తున్నమన్నారు అన్ని రకాల వైద్య పరీక్షల పై 20% డిస్కౌంట్ సదుపాయాన్ని కలిగిస్తున్నామని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిభిరానికి మేనేజర్ డైరెక్టర్,కొండేటి మల్లయ్య,కౌన్సిలర్లు శివకుమార్,యాదగిరి రెడ్డి,జయరాజ్,మౌనిక,మధు, యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం నేడే

న్యూఢిల్లీ: భాగ్యనగరం సిగలో ముస్తాబైన మరో మణిహారం ప్రారంభానికి సిద్ధమైంది. సుమారు రూ. 413 కోట్ల వ్యయంతో, పర్యావరణ అనుకూలంగా నిర్మించిన చర్లపల్లి నూతన రైల్వే టెర్మినల్‌ను ప్రధాని మోదీ సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించనున్నారని ప్రధాని కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్వనీ వైష్ణవ్, కిషన్‌రెడ్డి, సహాయ మంత్రులు సోమన్న, బండి సంజయ్, మంత్రి శ్రీధర్‌బాబు, దక్షిణమధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ తదితరులు పాల్గొననున్నారు. వాస్తవానికి గతేడాది డిసెంబర్ 28నే టెర్మినల్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణంతో వారం రోజులు సంతాప దినాలుగా కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ప్రారంపొత్సవం వాయిదా పడింది. ఈ టెర్మినల్ అందుబాటులోకి వచ్చాక సికింద్రాబా ద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఉండటం వల్ల ప్రయాణికులు నగరంలో ఎక్కడి నుంచైనా సులువుగా ఈ స్టేషన్‌కు చేరుకొనే వీలుంది.

**ఆధునిక హంగులు.. సదుపాయాలు..**

ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా ఆధునిక హంగులతో చర్లపల్లి రెండవ ప్రవేశద్వారం, నూతన రైల్వే టెర్మినల్‌ను అభివృద్ధి చేశారు. స్టేషన్‌లో 6 టికెట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేశారు. స్త్రీ, పురుషులకు ప్రత్యేక విశ్రాంతి గదులు ఉన్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఉంది. మొదటి అంతస్తులో కెఫెటేరియా, రెస్టారెంట్, విశ్రాంతి గదులు ఉన్నాయి. ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా 12 మీటర్ల వెడల్పుతో ఒక ఫుట్‌ఓవర్ బ్రిడ్జితోపాటు 6 మీటర్ల వెడల్పుతో మరో బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. మొత్తం 9 ప్లాట్‌ఫాంలలో 7 లిఫ్టులు, 6 ఎస్కలేటర్లు ఉన్నాయి. రైళ్ల నిర్వహణ కోసం ఆధునిక కోచ్ డిపోను కూడా నిర్మించారు. బస్‌బే తోపాటు కార్లు, బైక్‌లను నిలిపేందుకు విశాల పార్కింగ్ సదుపాయం కల్పించారు.

మూడు రైళ్లకు హాల్టింగ్ సదుపాయం

చర్లపల్లి టెర్మినల్‌లో మంగళవారం నుంచి మూడు రైళ్లకు హాల్టింగ్ సదుపాయం కల్పించనున్నారు. సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్‌కు వెళ్లే కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్ (12757/12758) మంగళవారం నుంచి ప్రతిరోజూ ఉదయం 8:32 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. నిమిషంపాటు ఆగాక సికింద్రాబాద్ బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో సాయంత్రం 7:02 గంటలకు చర్లపల్లికి చేరుకొని నిమిషం హాల్టింగ్ తరువాత సిర్పూర్ కాగజ్‌నగర్ బయలుదేరుతుంది. గుంటూరు%-%సికింద్రాబాద్ (17201/1702) ఎక్స్‌ప్రెస్ సికింద్రాబాద్‌కు వచ్చేటప్పుడు మధ్యాహ్నం 12:41కు.. తిరుగు ప్రయాణంలో మధ్యాహ్నం 12:50 గంటలకు నిమిషంపాటు చర్లపల్లిలో ఆగనుంది.

## రెండు తేదీలపై అజిత్ కుమార్ టీం ఫోకస్.. విదాముయార్చి ఏ డేట్‌కు రిలీజయ్యేనో..?

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. వరుస సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ ప్రాజెక్టుల్లో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా తెరకెక్కుతున్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా ఈ సినిమా విడుదల తేదీపై ఏదో ఒక న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తున్నా మేకర్స్ నుంచి మాత్రం అధికారిక ప్రకటన బయటకు రావడం లేదు. ఈ చిత్రం పొంగళ్ కానుకగా రాబోతుందంటూ వార్తలు వచ్చినా పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా విదాముయార్చి రిలీజ్‌పై ఆసక్తికర న్యూస్ ఒకటి సోషల్ మీడియాలో రౌండప్ చేస్తోంది. మేకర్స్ ఈ చిత్రానికి రెండు విడుదల తేదీలను పరిశీలిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. తాజా వార్తల ప్రకారం ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలనుకుంటున్నారని ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది.



## అప్పుడే ప్రేమలో పడిపోయా!



ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనీతో కలిసి పెళ్లి పీటలెక్కింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. గోవా వేదికగా వీరిద్దరి వివాహం వైభవంగా జరిగింది. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆంటోనితో ప్రేమ, పెళ్లి గురించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది కీర్తి సురేష్. ఇంటర్ చదవుతున్నప్పుడే ఆంటోని ప్రేమలో పడిపోయానని, దాదాపు 15 ఏండ్లుగా తమ ప్రేమాయణం కొనసాగుతున్నదని చెప్పింది. 'ఆంటోని నాకంటే ఏడేళ్లు పెద్ద. 2010లో తను నాకు తొలిసారి లవ్‌ప్రపోజ్ చేశాడు. అప్పుడే నాకు ప్రామిస్ రింగ్‌ను బహుమతిగా ఇచ్చాడు. దానిని ఇప్పటివరకు తీయలేదు. మేమిద్దరం గత రెండేళ్లుగా పెళ్లి ప్రయత్నాల్లో ఉన్నాం. డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టాం. ఆంటోనికి పబ్లిక్‌లైఫ్‌లో కనిపించడం అంతగా ఇష్టం ఉండదు. కాస్త సిగ్గు ఎక్కువ. అందుకే మేమిద్దరం ఎప్పుడూ మీడియా ముందుకురాలేదు. ఆంటోనిలాంటి మంచివాడు నా జీవితంలోకి రావడం అదృష్టంగా భావిస్తున్నా' అని కీర్తి సురేష్ ఆనందం వ్యక్తం చేసింది.

## జాతస్య మరణం ధ్రువం

జేడీ చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం 'జాతస్య మరణం ధ్రువం'. శ్రవణ్ జొన్నాడ రచనా, దర్శకత్వంలో రూపొందుతోన్న ఈ చిత్రానికి మల్కాపురం శివకుమార్ నిర్మాత. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని గురువారం మేకర్స్ విడుదల చేశారు. జేడీ చక్రవర్తి, నరేష్ అగస్త్య, సీరత్ కపూర్ సీరియస్ ఎక్స్‌ప్రెషన్స్‌తో ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నారు. ప్రీతి జింఘానియా రీఎంట్రీ ఇస్తున్న ఈ చిత్రంలో రాజేష్‌శర్మ, తనికెళ్ల భరణి, హిట్లెన్ తేజ్వాణి, మస్త్ అలీ, తులసి, ఈటీవీ ప్రభాకర్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: అర్జున్ రాజా, సంగీతం: జిబ్రాన్, రాజ్ ఆషూ.



## భారీ తారాగణం..
## 12 ఏళ్ల తర్వాత 'విశాల్' సినిమాకు మోక్షం

విశాల్ నటించిన ఒక సినిమా సుమారు 12 ఏళ్ల తర్వాత విడుదల కానుంది. సౌత్ ఇండియాలో విశాల్ సినిమాలకు మంచి మార్కెట్ ఉన్న సమయంలో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. ఇందులో టాప్ నటీనటులు కూడా ఉన్నారు. చిత్రీకరణ కూడా పూర్తి అయింది. అయితే, పలు కారణాల వల్ల సినిమా థియేటర్స్‌లో విడుదల కాలేదు. హీరో విశాల్, ప్రముఖ దర్శకుడు సుందర్ సి కాంబోలో తెరకెక్కిన చిత్రం 'మదగజరాజ'. ఈ చిత్రంలో విశాల్‌తో పాటు అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ నటించారు. షూటింగ్ పనులన్నీ కూడా 2012లోనే పూర్తి అయ్యాయి. ఈ మూవీలో ఐటెంసాంగ్‌లో సదా మెరుపులు ఉన్నాయి. ఆపై కోలీవుడ్ హీరో ఆర్య గెస్ట్ రోల్‌లో నటించాడు. సోనూసూద్, సంతానం వంటి ప్రముఖులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో కనిపించారు. బిచ్చగాడు ఫేమ్ విజయ్ ఆంటోనీ సంగీతం సమకూర్చాడు. ఇంతటి క్రేజీ కాంబినేషన్ ఉన్న ఈ సినిమా విడుదల తేదీని కూడా అప్పట్లో మేకర్స్ ప్రకటించారు. అయితే, నిర్మాతలు తనకు ఇస్తానన్న రెమ్యునరేషన్ ఇవ్వకుండా ఎగ్గొట్టారని కమెడియన్ సంతానం కోర్టును ఆశ్రయించారు. అక్కడి నుంచి సినిమా విడుదలకు బ్రేకులు పడుతూనే వచ్చాయి.

**'మదగజరాజ'కు మోక్షం**

సుమారు 12 సంవత్సరాల తర్వాత 'మదగజరాజ'కు మోక్షం దక్కింది. జనవరి 12 విడుదల చేసేందుకు కోలీవుడ్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. నిర్మాతల నుంచి డిస్ట్రిబ్యూషన్ రైట్స్‌ను విశాల్ తీసుకున్నట్లు తెలిసింది. ఇప్పుడు తన బ్యానర్ మీదనే ఈ సినిమాను తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నాడట. ఈ విషయాన్ని అధికారికంగా విశాల్ ప్రకటించనున్నారు. విశాల్ అసలు టార్గెట్ కోలీవుడ్. ఇప్పుడు అజిత్ విడాముయార్చి వాయిదా వేసుకోవడంతో టాప్ హీరోలు ఎవరూ రేసులో లేరు. దీంతో ఈ సినిమాకు కాస్త కలెక్షన్స్ వచ్చే ఛాన్స్ ఉంది. అందుకే ఆయన ఆ ప్లాన్ అనుసరిస్తున్నట్లు సమాచారం.





## నాన్నతోనే లైంగిక వేధింపులు..
### చనిపోయాడని తెలిసినా వెళ్లలేదు: ఖుష్బూ

ఏ బిడ్డకు అయినా తండ్రే సూపర్ హీరో. ముఖ్యంగా ఆడపిల్లలు నాన్న అంటేనే ఎక్కువ ఇష్టపడతారు. ఎవరైనా వేధిస్తే నాన్నతో చెప్పుకోవాలనుకుంటారు. కానీ నాన్నే వేధిస్తే.. లైంగిక దాడికి పాల్పడితే?.. ఈ కష్టాలను తట్టుకొని నిలబడింది సీనియర్ నటి ఖుష్బూ . పలు సందర్భాల్లోనూ తన తండ్రి వల్ల లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానంటూ బహిరంగంగా చెప్పింది. తాజాగా మరోసారి తన తండ్రి వల్ల ఆమె పడిన కష్టాలు, ఫ్యామిలీకి ఎదురైన సమస్యల గురించి బయటపెట్టింది. తనపై తండ్రి చేసిన లైంగిక దాడి బయటకు చెబితే ఎక్కడ ఇబ్బంది పెడతారోనని భయపడి చాలా కాలం దాచానని ఆమె చెప్పారు. కెరీర్ పరంగా బాగా సెట్ అయిన తర్వాత తండ్రిని ఎదురించానని చెప్పింది.మా నాన్నతోనే నాకు లైంగిక వేధింపులు ఎదురయ్యాయి. నా తల్లిని, సోదరులను దారుణంగా హింసించేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా ఏది దొరికితే దాడితో కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి వేధింపులను చూశా. నాపై జరుగుతున్న లైంగిక వేధింపులు బయటకు చెబితే ఇంకెంత హింసిస్తారోనని భయపడి చెప్పలేదు. చెన్నైకి వచ్చి, నా కాళ్లపై నేను బతకడం ప్రారంభించిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఆ తర్వాత కూడా మా నాన్న నన్ను వేధించాడు. దీంతో నేను ఎదురు తిరిగాను .అది తట్టుకోలేక షూటింగ్ ప్రదేశానికి వచ్చి అందరి ముందు కొట్టేవాడు. ఉబిన్ అనే ఒక హెయిర్ డ్రెస్సర్ నాకు తోడుగా ఉండి ధైర్యం చెప్పింది. 14 ఏళ్ల వయసులో మా నాన్న చేసిన లైంగిక వేధింపుల గురించి బయటకు చెప్పాను. ఆ తర్వాత ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లాడు. ఆయన ఎక్కడి వెళ్లాడని కూడా మేము ఆరా తీయలేదు. ఎప్పుడు ఆయనను కలవలేదు. గతేడాది ఆయన చనిపోయాడని విషయం బంధువుల ద్వారా తెలిసింది.

## లవ్ ట్రయాంగిల్ నహీ హై!

అర్జున్ కపూర్, రకుల్‌ప్రీత్ సింగ్, భూమీ ఫడ్నేకర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న రొమాంటిక్ కామెడీ ఫిల్మ్ 'మేరే హాజ్బెండ్‌కీ బీబీ'. 'లవ్ ట్రయాంగిల్ నహీ హై... సర్కిల్ హై' (ప్రేమ ముక్కోణం కాదు... వలయం) అనేది ఈ సినిమా క్యాప్షన్. ముదస్సర్ అజీజ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వసు భగ్నానీ, జాకీ భగ్నానీ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 21న రిలీజ్ చేయనున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. మరి... లవ్ సర్కిల్‌లో ఫైనల్‌గా ఏ ఇద్దరి ప్రేమ గెలిచిందో చూడాలంటే కొన్ని రోజులు వెయిట్ చేయక తప్పదు. ఇక ఈ సినిమాయే కాకుండా హిందీలో అజయ్ దేవగన్ 'దే దే ప్యార్ దే 2' చిత్రంలో ఓ హీరోయిన్‌గా నటిస్తున్నారు రకుల్. అలాగే కమల్‌హాసన్, కాజల్ అగర్వాల్ హీరో హీరోయిన్లుగా నటించిన 'ఇండియన్ 3' చిత్రంలో రకుల్ ప్రీత్ సింగ్ ఓ లీడ్ రోల్‌లో నటించారు. 'దే దే ప్యార్ దే 2' జూలైలో విడుదల కానుంది. 'ఇండియన్ 3' కూడా ఈ ఏడాదే రిలీజ్ అవుతుంది. అయితే విడుదల తేదీపై ఓ స్పష్టత రావాల్సి ఉంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.